వైశాఖ మాసపు ఎండ ప్రచండంగా ఉంది. అప్పుడే పెళ్ళికి వెళ్ళిన వారంతా ఆయాసపడుతూ తిరిగి వచ్చారు. పట్టుచీర విప్పేసి గుంటూరు నేత చీర కట్టుకుంటోంది వసంత. పల్లెటూరిలో కరెంటు కట్ చేయడంతో ఫ్యానులున్నా వేసుకో వీలక, ఎండని తిట్టుకుంటూ చెమటల్ని పెళ్ళికి వచ్చిన చేతి రుమాల్తో తుడుచుకుంటూ ఇంత ఎండలో మగ పెళ్ళివారేం చేస్తున్నారో అని పరిశీలించుకుంటున్న మేనత్తని తప్పించుకుని తల్లి దగ్గరగా వెళ్ళి కూర్చుని మేనల్లుడి పట్టులు విప్పుతూ వసంత "పెళ్ళికూతురు చాలా చిన్న పిల్ల కదే!" అంది.

తననే ప్రశ్నించినట్లుగా వసంత పెద్ద మేనత్త సరసమ్మ "ఆః చిన్నదేను. చిట్టి బాబు కంటే ఏడాది చిన్నది! రుక్మిణమ్మ అక్కయ్య విశాఖపట్నంలో ఉంది కదా! వాళ్ళ అమ్మాయి కాలేజీలో చదువుతూ వేరే జాతి వాడిని పెళ్ళాడింది కదా! దాంతో రుక్మిణికి మహాలాగే చదువుల వల్ల లాభం లేదు నష్టం లేగాని అని తెలిసి వచ్చిందిలే! తన కూతుర్ని చదివిస్తే ఇదేం కొంప ముంచుతుందోనని భయపడి ఎస్సెల్సీ వ్రాస్తూనే ముడి వెయ్యాలనిపట్టుబట్టింది. భగవంతుడూ అనుగ్రహించాడు. వాళ్ళన్నయ్య ఒప్పుకున్నందువల్ల పెళ్ళి ఇక్కడే జరిగింది. మనమూ చూసేం" అంటూ కొంగు చెంగుని ఎత్తి చెమట తుడుచుకుందావిడ. ఈ ప్రసంగాలన్నీ ఆఖరికి ఎక్కడికి వెడతాయో తెలిసిన వసంత, తమ్ముణ్ణి చూస్తూ "గోపీ, అత్తయ్యలకి గంగా బోండాలు కొట్టిద్దాం వస్తావా" అంటూ పెరట్లోకి వెళ్ళింది.

వసంతకి ఒక్కడే తమ్ముడవడంతో గోపీ చదువుకోసరమనే వసంత మద్రాసులో ఉంటోంది. తమ్ముడికి వండి పెడుతూ, తాను ఉమెన్స్ కాలేజీలో పనిచేస్తోంది. పెళ్ళి చేసుకోవటం ఆట్టే ఇష్టం లేనందువల్ల ఆ మాటే తలపెట్ట వద్దని తండ్రిని కోరింది.

సెలవు లివ్వగానే ఇద్దరూ పల్లెకి వచ్చేస్తారు. వాళ్ళ నాన్న గారు ఉద్యోగం మద్రాసులోనే చేశారు. రిటైరయ్యాక ఉన్న నాలు గెకరాలు చూసుకుందామని పల్లెటూరికి వచ్చేశారు. అక్కా చెల్లెళ్ళు అప్పుడప్పుడు వస్తారు.

కొట్టిన బోండాల్ని అత్తయ్యల కివ్వ డానికి వచ్చారు అక్కా తమ్ముడూను. వసంతకి తెలుసు— అత్తయ్య కాస్త గట్టిగా మాట్లాడినా ఆవిడ ప్రాణాలన్నీ తమ మీదనే ఉన్నాయని. వాళ్ళబ్బాయికి చదువు చెప్పించి చదువుకుంటున్న గోపీ అన్నా, బాగా చదువుకొచ్చిన వసంత అన్నా ఆవిడకి గారం. కానీ మాటలు మాత్రం వెటకారంగా ఉంటాయి.

బోండాలు త్రాగుతూండగా చిన్నత్తయ్య "ఏమమ్మా, వదినా, ఈ ఏడాదన్నా పాపకు పెళ్ళి పెట్టిస్తావా?" అని ప్రశ్నించింది.

"వాడి చదువు అవనీ అంటోంది"

"ఆ ఇలా అయితే జుట్టు కాస్తా నెరిసిపోతుంది. ఇంక పెళ్ళి అయి నట్టేను."

"పోనీలే చిన్నత్తయ్యా! అప్పుడు పెద్దబావ నిచ్చి చేస్తే అక్కయ్యకి ఇంట్లోనే చదువు చెప్పే ఉద్యోగం వస్తుంది" అంటూ గోపీ వసంతని చూసి కన్ను గీటాడు.

గోడవారగా కూర్చున్న ప్రసాదరావు "చూస్తూ ఉండవోయ్ మా వాడు నైట్ కాలేజీలో చేరి బి. ఎ. పరీక్ష ఇస్తేస్తాడు" అంటూంటే వీధిలో నుంచి వస్తున్న శేఖరం "గోపీ, గోపీ" అంటూ చాలా మంది ఆడవారినీ చూసి వెనక్కి వెళ్ళిపోబోయాడు.

"శేఖర్, రా! పెరటి అరుగు మీద కూర్చుందాం. ఫస్టు క్లాస్ ఫ్యాన్లు ఉన్నాయి. ఏ కరంటూ అక్కర లేదు" అంటూ గోపీ శేఖర్ని తీసుకుని పెరటి

## 'విశాఖ'

అరుగు మీదికి వెళ్ళాడు. వసంతకూడా వెళ్ళింది. కరెంటు పోతే వసంతా గోపీలకి పెరటరుగే శరణ్యం. అక్కడ కొబ్బరి చెట్లు ప్రకృతి ప్రసాదించిన విసన కర్రలు. పెద్ద జామిచెట్టు, సంపెంగ చెట్టు, దొండపాదు, కొబ్బరిచెట్లు అన్నీ ఉండటంతో ఆ అరుగు మీద చల్లగానే ఉంటుంది, గాలి బాగా వీస్తుంది.

అరుగు మీద కూర్చున్న ముగ్గురూ మద్రాసు కబుర్లలో పడ్డారు.

"ఈ ఏడాది మద్రాసులో ఎండలు చాలా ఎక్కువగా ఉన్నా... ...!" అంటూన్న వసంతతో ఏకీభవిస్తూ— "అవునండీ! అన్నయ్యా వదినా మా కజిన్ ఇంటికి ఊటీకి వెళ్ళిపోయారు. అందుకే రుక్మిణత్తయ్య గారింటి పెళ్ళికి నే రావాల్సి వచ్చింది. గోపీ ఉంటాడు కదా అని నేనూ ఒప్పుకున్నాను" అన్నాడు శేఖరం.

"అలాగా! మీ అన్నయ్య ఎక్కడ పని చేస్తున్నారు?, అంది వసంత.

సాధారణంగా ఇలాంటి ప్రశ్నలు అడగటం వసంతకి తెలవదు. కాలేజీలో కూడా ఆడపిల్లల్ని ఇలాంటి అనవసర




మైన ప్రశ్నలు అడగటం. ఇప్పుడైనా ఏదైనా నాశనాట్లాడాలి. కదా అని అడిగింది-అంతేనా.

''కష్టమ్ముల్లోంండి. అసలు మా ... సెంట్రల్లో పెళ్ళి అవాల్సిం చేసు. అది అయుఉంటే మెడ్రాసులోనే జరిగేది. నేనూ ఇక్కడికి వచ్చేవాణ్ణి కాను. అది ఆగిపోవటం వల్లే దీనికి వచ్చేను''

''ఏరా శేఖర్! ఎందువల్ల ఆగిపోయింది, మా కజిన్ వాళ్ళ సినిమాల్లో లాగా కట్నం డబ్బు ముందర కక్కమన్నా రేమిటి?'' గోపీ వేళాకోళంగా అడిగాడు.

''కాదురా! రాజకీయంతే పిల్ల నచ్చింది. పెద్దనాన్నగారు గాంధీవాది. అతనికి కట్నాలంటే ఇష్టం. కానీ....''

''ఏమిటోయ్ ఆగిపోయావు. పిల్లకి పిల్లాడూ, పిల్లాడికి పిల్లా నచ్చినా పెళ్ళి ఆగిపోయిందంటే, కట్నాల్లోను, లాంఛనాల్లోనూ తేడాలు వచ్చి ఉండాలి''



"కాదు గోపీ. ఆ పిల్ల సంగతి గురించి ఏదో కొంచెం అనుమానం వచ్చింది. దాంతో మావాళ్ళు ముహూర్తం పెట్టమన్నా ఉత్తరం వ్రాయలేదు. నాన్నే శారు" వసంతకి కుతూహలం హెచ్చింది.

"అంటే" అని వివరా అడిగింది.

"ఆ అమ్మాయి ఫైనలియర్ చదువుతోందిట. మా రాజు నాన్నగారితో కలిసి పెళ్ళి చూపులకి వెళ్ళాడు. పిల్ల చాలా బాగుందన్నాడు. కట్నాం గురించి ప్రశ్న లేదు. పెద్దనాన్నగారికి నాన్నగారు వ్రాశారు. అన్నీ బాగున్నాయి. వచ్చి అన్నీ మాట్లాడుకున్నా సరే లేదంటే తనే మాట్లాడుతానని వ్రాశారు. రాజు అన్నీ మా నాన్నగారికే వదలి వెళ్ళిపోయాడు." పెద్దనాన్నగారు తన కేమీ తెలవదనీ నాన్నగార్నే మాట్లాడమనీ వ్రాసేశారు. మా అన్నయ్య మిలిటరీ క్యాంపు నించి వచ్చాడు. దాంతో కారు తీసుకుని తాను వస్తానని చెప్పి, అన్నయ్య నాన్నగారిని కారులో ఎక్కమన్నాడు. ఇద్దరూ కలిసి అడయార్ నుంచి శాంథోమ్‌లో ఆపిల్ల ఇంటికి వెళ్ళారట. వాళ్ళింటి గేటు దగ్గర కారుని స్లో చేసి కాంపౌండులోకి కారుని తిప్పుదామని అన్నయ్య గేటు దగ్గర ఆపాడట. గేటు తెరుచుకుని లోపలికి వెళ్దామనుకుంటున్న అన్నయ్య ఆ గేటు తెరుచుకుని వస్తున్న అమ్మాయిని చూసి నిర్ఘాంత పోయాడట్ట. వెనక్కి తిరిగి వచ్చి నాన్నగార్ని ఆ అమ్మాయి ఆ ఇంటికి చెందినమ్మాయేనా అని అడిగాడట. ఆ పిల్లే పెళ్ళికూతురు అన్న నాన్నగారి మాటలు విని కారులో ఎక్కి వెనక్కి త్రిప్పేసి ఇంటికి వచ్చేశాడు. నాన్నగారితో "ఈ పిల్ల నాకు తెలుసు మన రాజుకి వద్దు" అన్నాడట. ఒక స్మగ్లింగ్ కేసు సందర్భంగా ఇన్వెస్టిగేట్ చేస్తుంటే ఈ పిల్లని కలుసుకో వలసి వచ్చిందని అలాంటి అమ్మాయి మనకి వద్దనీ చెప్పాడు.

వసంత గుండె వేగంగా కొట్టుకుంది.

"ఆ అమ్మాయి ఏ కాలేజీలో చదువుకుంది? ఆ పిల్ల పేరు తెలుసా?" అని ఆత్రతగా ప్రశ్నించింది.

"మా కాలేజీయే ననుకుంటా సరిగ్గా తెలవదు" అన్నాడు శేఖరం.

"శేఖరం ఏమీ అనుకోకపోతే ఆ పిల్ల పేరు, ఏ కాలేజీలో చదివిందో ఒక్క ఉత్తరం ముక్క వ్రాసి కనుక్కో, లేదా నీతోపాటు నాకూ నర్కార్‌లో టిక్కెట్టు కొను. నేనూ మద్రాసుకు వస్తాను. నాకు బాగా కావాల్సిన ఒక అమ్మాయి పెళ్ళి ఇలా ఆగిపోయిందని విన్నాను. ఈ పిల్లే



రాజసం

ఫోటో — ఎ. ప్రసాదరెడ్డి (ఇచ్ఛాపురం)

ఆ పిల్లయితే ఇది జరిపించే పూచీ నాది" అంది వసంత.

"నే రేపే వెళుతున్నాను. మీరూ వస్తారా?" అన్న ప్రశ్నకి

"ఓ—తప్పకుండా. రాజమండ్రిలో ఏ.టి.సి. నో కాలేజీవాళ్ళ వడి ప్రతివారాలకు నైనా వెళ్ళిపోదాం" అంటూ లోపలికి వెళ్ళి, తల్లిని ఒంటరిగా పిలిచి "అమ్మా నేను అర్జెంటుగా మెడ్రాస్ వెళ్ళాలి. నీకు వివరాలన్నీ తర్వాత చెబుతాను. ఎవరేనా అడిగితే కాలేజీ నుంచి ప్రిన్సిపల్ టెలిగ్రామ్ ఇచ్చిందనీ, ప్రాక్టికల్స్‌కి నేను వెళ్ళి తీరాలని అబద్ధం చెప్పేయి. ఒక అమ్మాయి జీవితం నా చేతుల్లో ఉంది" అని తల్లితో చెప్పి చిన్న చేతి బ్యాగుతో శేఖరం వాళ్ళకార్లో రాజమండ్రికి బయలు దేరింది. గోపి ఏమీ అర్థంకాక చూస్తూ "టాటా" చెప్పాడు.

మద్రాసులో దిగాక నేరుగా ఇంటికి వెళ్ళక శేఖరం గారింటికే వెళ్ళింది. శేఖరం నాన్నగారు ప్రొద్దుటే వాకింగుకి వెళ్ళి పోయినందువల్ల మెల్లగా స్నానంచేసి శేఖరం తల్లితో కబుర్లకి దిగు దామను కుంది. స్నానంచేసి వచ్చేసరికి ఆవిడ పూజలో మునిగిపోవడంతో కాలుకాలిన పిల్లిలా డ్రాయింగు హాలులో ఇటూ అటూ తిరుగుతూ ఫోను కేసి చూస్తూండిపోయింది. మాధవి ఫోను నెంబరు రాసుకున్న డైరీ కూడా ఊర్లో వదిలేసింది. మాధవి తండ్రి పేరు సరిగా తెలవదు. ఆ పిల్ల మాధవేనా? మాధవే అయితే తను చెప్పితే వీళ్ళు నమ్ముతారా? అన లింతకీ ఆ పిల్ల మాధవి కాకపోతే ముందూ వెనకా ఆలోచించకుండా ఇలా వచ్చినందుకు తల్లి దగ్గర ఎన్ని తిట్లు తినాలో అనుకుంటుండగానే శేఖర్ వచ్చి "నాన్నగారు వచ్చారు" అని చెప్పాడు.

వచ్చిన పని ఎలా మొదలు పెట్టాలో తెలవక చేతులు నలుపుకుంటూ కూర్చుంది. మెల్లగా రావుగారే చిక్కు విడదీశారు— "ఎవరమ్మా! ఏం కావాలి?" అంటూ.

"మీ శేఖరం మా తమ్ముడు గోపీతో స్కూల్లో చదువుకున్నాడు. మా నాన్నగారు మీ కజిన్ రుక్మిణి గారింటి ఎదురింటిలో ఉంటున్నారు. నేను ఇక్కడ ఉమెన్స్ కాలేజీలో లెక్చరర్‌గా పని చేస్తున్నాను."

"నే నేం చెయ్యాలమ్మా నీకు?"

"మరేం లేదండీ! హద్దు మీరు తున్నా ననుకోకండి. మీరు మీ రాజుకి చూసిన పిల్ల పేరు చెప్పగలరా?"

"ఎందుకులే అమ్మా! ఆ విషయం ఎత్తవద్దని మా మూర్తి అన్నాడు" అన్నా రాయన.

"ప్లీజ్, పేరు చెప్పండి" అని ప్రాధేయ పడింది.

"పేరు మాధవి. మీ కాలేజీ పేరు ఏమిటమ్మా? ఆ పిల్ల బహుశా మీకు తెలిసే ఉంటుందిలా ఉంది" అంటున్న అతన్ని మధ్యలోనే ఆపేసి—"మాధవా! ఎగ్మూరులో లేడీస్ కాలేజీలో చదువు తోందా? బీచి దగ్గరి కాలేజీలోనాండి?" అంటూ ప్రశ్నించింది.

"రెండూ కాదమ్మా" అంటూండగానే—"అయితే మా కాలేజేను. నాకు ఆ పిల్లని బాగా తెలుసండీ. బాగా పాడు తుంది. ఎడమ బుగ్గమీద దిష్టిబొట్టు పెట్టినట్లు పుట్టుమచ్చ ఉంటుంది. పాడుగాటి జడ. జయదేవ అష్టపదులు అంటూ పోతూన్న వసంతని కష్టంమీద ఆపి, "బాగా పాడుతుంది" అంటూ చెప్పు ఆపి, కుర్చీలో కూర్చోమని, శేఖరాన్ని కాఫీ తెమ్మని పంపారు రావుగారు.

"నాకు ఆ పుట్టుమచ్చ బాగా కన పడింది. అన్న పదేలా ఉంది. బాగాపాడింది.

ఏది ఏమైతేనేం, తల్లీ, ఎన్ని బాగుంటే నేం?" అంటూ నిట్టూర్చారు.

"ప్లీజ్ నా మాట వింటారా? ఆపిల్ల చాలా మంచిది. కస్టమ్స్ ఆఫీసు వాళ్ళు ఆ పిల్లని చూట్టానికి రావటం అదీ, నాకూ మా ప్రిన్సిపాలుకీ అందరికీ తెలుసు. ప్లీజ్ నా మాట నమ్మండి. ఆ మాధవి చాలా మంచి పిల్ల, దీనికంతకీ పరోక్షంగా నేను కూడా కారణమే."

"చెప్పమ్మా! నావల్ల పొరపాటుంటే దిద్దుకుంటాను."

"పోయిన ఏడాది మా పిల్లలు ఎక్స్‌కర్షనుకి వెళ్ళాలని అడిగారు. నాకు కాలేజీ పనున్నలేదు. మాధవి స్నేహితురాలు లీల వాళ్ళ మావయ్యగారి కాలేజీ బస్సుని అడుగుతానంది. ఒంటరిగా పంపవద్దు అని కూడా సాయంగా మాధవిని పంపేం. మాధవి, లీల కూడా మగపిల్లల కాలేజీకి వెళ్ళారు. ఆరోజు అక్కడ ఫోటోగ్రఫీ కాంపిటీషన్‌కి మగపిల్లలందరూ ఫోటోలు తీస్తున్నారు. లీల మావయ్య చాలా ఫార్వర్డ్ మనిషి. తన దగ్గరకి వచ్చిన మగ పిల్లలందరికీ వీళ్ళిద్దర్నీ ఇంట్రడ్యూస్ చేసి హడావుడి చేశారట. బస్సు గురించి వాకబుచేసి, దానికి కావాల్సిన ఐద్వాన్సు ఇవ్వటానికని మాధవి పర్సు తీసిందట. అప్పుడే లైబ్రరీ కార్డు పడి పోయి ఉండాలి. చూసుకోనే లేదు. ఆ కాలేజీలో అంతక్రితం వారమే లైట్ మ్యూజిక్ పోటీల్లో మాధవి ఫస్ట్ ప్రైజు తెచ్చుకుంది. నేను చాలా త్వరగా మాట్లాడు తున్నాను. మీరు ఫాలో అవుతున్నారా" అంటూ క్లాసులో అమ్మాయిల్ని అడిగి నట్లు రావుగార్ని అడిగింది వసంత.

రావుగారు నవ్వుతూ "ఐ కెన్ ఫాలో యూ ప్లీజ్ ప్రొసీడ్" అన్నారు.

"ఈ ఏడాది ఒకరోజు నేను క్లాసులో ఉండగానే ప్రిన్సిపాలు దగ్గర్నుంచి మాధవిని రమ్మని కబురు వచ్చింది. వెళ్ళి వచ్చాక ఆ పిల్ల నా క్లాసులో కళ్ళు తేల వేసి, క్రింద పడిపోయింది. మెల్లగా అడగ్గా అసలు చెప్పింది. కస్టమ్స్ వాళ్ళు ఏదో ఇన్వెస్టిగేట్ చేస్తూ తనని ప్రశ్నించారని ఇది తెలిస్తే తన తండ్రికి గుండె పోటు వస్తుందని భయపడి పోయింది. మెల్లగా అడిగిన మీదట, లీలకూడా వివరాలు ఇచ్చిన మీదట జరిగింది మేం ఊహించుకున్నాం. మా ప్రిన్సిపాల్ మాధవికి అలాంటి వాటితో సంబంధం లేదని గట్టిగా చెప్పడం వల్లనో ఏమో వాళ్ళూ మా కాలేజీకి మరి రాలేదు. కానీ అదే ఆ పిల్ల పెళ్ళి చెడగొడుతుందని నేను అనుకోలేదు.

అసలు ఆ కుర్రాడెవరో సింగపూర్ నుంచి వచ్చిన వాడుట. డ్రగ్సు ఫ్రెండ్సుకి పంపటానికితడు రింగ్ లీడరు అని మాకు తర్వాత తెలిసింది. తను కలుసుకున్న వారిని గురించి డైరీలో వ్రాసుకోవడం అలవాటుట. మాధవి కాంపిటీషన్కి వెళ్ళినపుడే మెట్ మాధవి అంటూ వ్రాసుకున్నాడట. బస్సుకోసం వెళ్ళినపుడు మాధవి పర్సులోంచి పెద్ద ఫోటోని లైబ్రరీ కార్డునుంచి చింపి తన డైరీలో ఉంచుకున్నాడులా ఉంది. ఫోటో కాంపిటీషనుకోసం ఫోటోలు తీస్తున్న కుర్రాడెవరో లీల మావయ్య మాధవినీ, లీలనీ ఆ పిల్లాడికి ఇంట్రడ్యూస్ చేస్తూంటే తీసిన ఫోటోకూడా డైరీలో పెట్టుకునే సరికి అవన్నీ దొరికిన కస్టమ్స్ వాళ్ళు మాధవిని ఆ పిల్లాడి గర్ల్ ఫ్రెండుగాఊహించుకుని ఉంటారు. మరి వాళ్ళు మా కాలేజీకింక రాకపోయే సరికి ఆ గొడవ మర్చిపోతున్న మమ్మల్ని మళ్ళీ ఆ గొడవలోకి దింపుతున్నాడు భగవంతుడు. ఆ పిల్లకి బాయ్ ఫ్రెండ్సెవరూ లేరు. ఆ పిల్లాడెవరో కూడా తెలవదు. కస్టమ్స్ వాళ్ళ మామూలు ప్రశ్నలకే ఆ పిల్ల భయపడి మూర్ఛపోయింది. అందుకే ఆ పిల్ల ఏ కాంపిటీషన్లకీవెళ్ళనంటుంది. మేమే సెల్ఫిష్గా కాలేజికి రోలింగ్ కప్పుకోసరం పంపుతుంటాం. లాస్టియర్ లీలకి సాయంగా వెళ్ళమని మాధవిని మేమే బలవంతం చేశాం. పరోక్షంగా వీటన్నింటికీ మేమే కారణమండీ. వాళ్ళెవరో ప్రశ్నలడిగినట్లు తెలిస్తేనే వాళ్ళనాన్న తట్టుకోరని ఆ పిల్ల మూర్ఛపోయింది గదా! ఇప్పుడదే తన పెళ్ళికి అడ్డు వచ్చిందని తెలిస్తే ఆ పిల్ల వాళ్ళ నాన్న ఎలా తట్టుకోగలరండీ. మా అబ్బాయిని కాస్త మా ప్రిన్సిపాల్తో ఫోన్లోమాట్లాడమనండి' అంటూవసంత రావుగారితో అంటూంటే పూజ ముగించుక.వచ్చిన శేఖరం తల్లి అక్కర్లేదమ్మా! నీమాట మేం నమ్మాం ఇప్పుడే ఫోనుచేసి ముహూర్తం పెట్టమంటాం'' అన్నారు.

వీధిలో టాక్సీ ఆగిన చప్పుడైంది.

అడుగో నమ్మా మూర్తి వస్తున్నాడు నువ్వే మాట్లాడు'' అన్నారు.

సామాన్లు పనివాడు తెస్తూంటే మూర్తి లోపలికి వచ్చాడు. వసంతని చూస్తూనే మీరు లెక్చరర్ కదూ!'' అంటూ ప్రశ్నించాడు. అవునండి. తండ్రికేసి చూస్తూ నాన్నగారండీ ఊటీలో ఆ కుర్రాడు వాడే సింగపూర్ నుంచి వచ్చి ఇక్కడ డ్రగ్సుతో పడ్డాడే వాడ్ని అరెస్టు చేశారు. వాడికీ ఈ మాధవికి అసలు పరిచయం లేదుట. నావల్ల చాలా పొరపాటయింది. అందుకే వెంటనే బయల్దేరి వచ్చాను. రాజుకీ చెప్పాను. వాళ్ళకి ఫోను చెయ్యండి. పెళ్ళికి ముహూర్తం పెట్టమని'' అన్నాడు.

''అన్నయ్యా! అందుకే ఈవిడ మన ఊరు నుంచి నాతో బయల్దేరి వచ్చారు. నీకు చెప్పి కన్విన్స్ చేద్దామని వచ్చారు'' అన్నాడు శేఖరం.

తల్లీ అందరూ నీలాగే విద్యార్థుల మీద శ్రద్ధ చూపితే ఎంత బాగుంటుంది'' అన్నది శేఖరం తల్లి. తన ప్రయాణం వృధా కాలేదన్న సంతోషంతో వసంత ఇంతకీ ఆ భగవంతుడు దయ చూపాడు. ఎలాగైనా ఇవాళరాత్రికి నాకు కలకత్తా మెయిల్కి టిక్కెట్టు తెప్పించగలరా?'' అని అడిగింది.

ఇదుగో టిక్కెట్టుకి ఫోనూ, ముహూర్తానికి ఫోనూ ఒకదాని వెంట ఒకటి చేస్తా'' అంటున్న మూర్తితో ముందర మాధవి ఇంటికే ఫోను చెయ్యండి నాకు మెయిల్కి దొరక్కపోతే ఏం ఫరవాలేదు. సర్కారు ఉండనే ఉంది ముందర వాళ్ళ ఆదుర్దా తీరుతుంది అక్కడకే ఫోను చెయ్యండి'' అన్న వసంతని చూస్తూ.

వాళ్ళకంటే ఆదుర్దా మాకే ఎక్కువగా ఉంది'' అన్న శేఖరంకేసి తలత్రిప్పిన వసంత కళ్ళకి చిద్విలాసంగా నవ్వుతూ వేణుమధ్యని పిల్లన గ్రోవితో నిల్చున్న శ్రీకృష్ణుడి విగ్రహం కన్పించి

శ్రేయాన్ స్వధర్మో విగుణః
పరధర్మాత్స్వనుష్ఠితాత్
స్వధర్మే నిధనం శ్రేయః
పరధర్మో భయావహః!!''

అంటూన్నట్లన్పించింది. స్వధర్మం పరధర్మం అంటూంటే ఎలా, ఒకస్టూడెంట్ జీవితం పాడవుతూంటే చేతనయిన సాయంచేసి బాగు చెయ్యటం గురువు కర్తవ్యం అని చెప్పాలని ఉన్నా మౌనంగా నవ్వి ఊరుకుంది—

*

ఆమె అందమైన యువతి. కానీ, విధివంచితురాలు. ఒక బిడ్డ తల్లి. తన బ్రతుకు తను బ్రతకాలనుకుంది. అతడామె ప్రేమికుడు. కానీ, శాపగ్రస్తుడు. అతని జీవితాన్ని కాలం కాటువేసింది.

వారి చిర అనురాగాలు చివురించి, మొగ్గ తొడిగితే...
ఆ మొగ్గ వికసించి పరిమళిస్తుందా?
ఆ రేకలు ఏనాటికైనా విచ్చుకుంటాయా?
ఆ సుమ పరిమళాలు వారి జీవితాలను స్వర్గసీమలుగా మార్చగలుగుతాయా?



ఆ రేకలు విచ్చుకుంటాయా?

శ్రీమతి అధరాపురపు తేజోవతి రచన
1977 నవంబరు 2 వ తేది సంచిక నుండి
సీరియల్ గా ప్రచురించబడుతుంది